# వీరనారి దుర్గావతి

రచన:
శ్రీ కోపల్లె రామారావు.

గోండు మండలపు రాజధాని గోండ్వానాయందలి సభామందిరము కిటకిటలాడుచుండెను. ఆ రాజసభామందిరమునందు లక్షమంది ఆహూతులు ఆసీనులగుటకు తగిన ఆసనములమర్చబడినవి. మంత్రి, సామంత, దండనాయకాదులునూ, విదేశీ సంస్థానాధిపతుల ప్రతినిధులును రాయభారులును, పురప్రముఖులును సామాన్య ప్రజలనూ వారి వారి ఆసనముల నలంకరించిరి.

సభయందు ప్రజా సందోహమెంతయున్ననూ సవ్వడి ఇసుమంతయునూ లేక నిశ్శబ్దముగా నుండెను. సమున్నత వేదికపై రెండు రత్న సింహాసనములు మెరయుచుండెను. సభికులందరునూ మహారాణి ఆగమనము కొఱకు ఆతురతతో ఎదురు చూచుచుండిరి. ఆ నాడు మహారాణిని ఏమని తీర్పు చెప్పునో రాజ్యభవిష్యత్తు ఎటులుండునోయని ఎవరిలో వారు వితర్కించుకొనుచుండిరి.

ఇంతలో మహారాణి ఆగమనమునకు సూచనగా కంచు ఢక్క ఢమఢమలాడెను. మరుక్షణమే మంగళ వాద్యములు మ్రోగుచుచూ స్వాగతము చెప్పుచుండగా మహారాణి యొక్క వంశ గౌరవ మర్యాదలునూ, ప్రతాపమునూ వర్ణించుచున్న భట్రాజు వెనుక నుని శిత విచ్చు కరవాలములను ధరించిన అంగరక్షకులు వెంటరాగా మహారాణి దుర్గావతి సభావేది వద్దకు సింహగమనముతో నడచెను.

మహారాణి రాకను చూచి సభికులందరూ గౌరవ పూర్వకముగా తమ ఆసనములపై నుంచి లేచిరి. వేదికపై గల అగ్రసింహాసనముపై మహారాణి దుర్గావతి సభావేదిక వద్దకు సింహగమనముతో నడచెను.

మహారాణి రాకను చూచి సభికులందరూ గౌరవ పూర్వకముగా తమ ఆసనములపై నుంచి లేచిరి. వేదికపైగల అగ్రసింహాసనముపై మహారాణి కుమారుడునూ రాజ్యాధికారియూ నగు మహేంద్రగోండ్రుడు కూర్చుండెను. దాని సరసనే యున్న సింహాసనముపై సభికు లకు నమస్కరించిన పిదప మహారాణి కూర్చుండి సభికులను కూడ తమ యాసనముల నధిష్ఠించవలసినదిగా కోరెను.

పిదప తన యాసనము నుంచి లేచి మహారాణి దుర్గావతి సభను నలుమూలలా పరికించి చూచి సభికుల నుద్దేశించి గంభీరముగా ఇట్లు పలికెను.

మంత్రి సామంత దండ నాయకాది ముఖ్యులారా; వివిధ దేశ ప్రముఖులారా! పురప్రజలారా, సుమారు అయిదు వసంతములకు ముందు మనగోండు మండలాధిపతి, మహారాజా మహాగోండులు మనలను దుఃఖసముద్రమున ముంచి స్వర్గసింహాసనము నధిష్ఠించుటకు వెడలి పోయిరి. యువరాజు రాజమహేంద్రగోండుడు బాలుడగుటచే ఆ నాటి నుండియూ రాజ్యభారమును నేనే స్వయముగా వహించి యువరాజు పేరుపై నడుపుచున్నానను విషయము మీ కెల్లరకునూ విదితమే. భగవానుని దయాకటాక్ష వీక్షణముచే మన రాజ్యమున కరువు, కాటకములు లేక సుభిక్షముగా నుండి ప్రజలు సుఖించుచున్నారు. ప్రజలందరునూ కష్టించి దేశమును సస్యశ్యామల మొనర్చి ఆహారధాన్యములకు కొదువ లేకుండుగ జేసినారు. ఇందులకు మీ కెంతయూ కృతజ్ఞురాలను. ఇపుడు నేను ప్రకటించు ముఖ్యవిషయమేమనగా మొన్నటి దినమున అఖండ ఢిల్లీ సింహాసనాధీశ్వరులగు అక్బరు పాదుషా మనకు ఒక శ్రీముఖమును వారి రాయభారిచే పంపినారు.

"మనము స్వాతంత్ర్యమును వదలుకొని వారి రాజ్యమునందు ఎట్టి షరతులూ లేకుండా చేరవలెననియూ లేనిచో వారి గజ పద ఘట్టనములకు మనము బలి కావలసి వచ్చుననునది అందలి సారాంశము"

"నేను పలుబరి గంటలు నిర్విరామముగా ఆలోచించియూ, మంత్రుల సలహాల ననుసరించియూ ఒక నిర్ణయమునకు రాలేక పోతిని. సామ్రాజ్యలక్ష్మి కనులగు బిడ్డలగు మీ యోచన ననుసరించి కర్తవ్యమును స్థిర మొనర్చుకొనుటకు మిమ్మందరనూ సమావేశపరచితిని. సావధానులుగ యోచించి రాజ్య శ్రేయస్సు దృష్టిలో నుంచుకొని నాకు కర్తవ్యమును సూచింపుడు. మీ సూచన ననుసరించి భవిష్యత్తు నిర్ణయ మొనరించెదను" అని గంభీరముగ పలికి సభను కలియ చూచి తన ఆసనముపై కూర్చుండెను.

నిశ్చలమయిన కాసారమందు ఝంఝామారుతము వలన కలుగు కలకలము వలె సభయందు గుసగుసలు బయల్వెడలెను. సభికులందరునూ ఒకరితో నొకరు వితర్కించుకొనసాగిరి. ఒకరు సమరమే శ్రేయస్కరమని వేరొకరు శాంతియే కర్తవ్యమని వాదులాడసాగిరి. అంత ప్రధాన సచివుడునూ బుద్ధికి బృహస్పతియునూ యగు రావల్ మల్లుడు లేచి సభకు నమస్కరించి ఇట్లనెను.

(తరువాయి 28వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

"ప్రజలారా, సమరము సర్వనాశనకారి. శత్రువు సామాన్యుడుగాడు. అఖండ మొగలాయీ సామ్రాజ్య చక్రవర్తి. అతి సామాన్యమగు మన సైన్యముతో వైరిని జయించుట సులభము గాదు. సామ, దాన, భేద, దండోపాయములను చతుర్విధోపాయములందునూ అంత్యోపాయమును ప్రప్రథమముననే ప్రయోగించుట తగదు. సంధియే కర్తవ్యమని నాకు తోచుచున్నది." పైన తమ చిత్తము అని కూర్చుండెను. తోడనే సర్వసేనానియూ, యువకుడునూ అగురంజిత్ సేను నిలువ నిలువబడి సభను కలియచూచి, "పౌరుషవంతులగు ఓ ప్రజలారా, శత్రువునకు యుక్తాయుక్త విచక్షణమే యున్నచో న్యాయరహితముగ మన రాజ్యమాశించడు. విచక్షణలేని పశువుతో సంధి యొనర్చుటకంటె రణరంగమున మరణించుట మేలు. విజయమో వీరస్వర్గమో తేల్చుకొనుటయే మనకు గల ఏకైక కర్తవ్యం "మొగలాయీ చక్రవర్తిని చీల్చి చండాడాలి. అని వీరావేశముతో నినాదములు గావించిరి. అంతట మహారాణి నిలువబడి ప్రజలారా మీయభీష్టానుసారముగా యుద్ధ ప్రయత్నములు గావించబడును. త్వరలో రణరంగమున శత్రుసంహార మొనర్చుటకు సిద్ధముగ నుండుము అని ప్రబోధించి సభ చాలించెను.

అఖండ మొగలాయీ సామ్రాజ్యాధినేత, ఢిల్లీ చక్రవర్తియూ వీరాధివీరుడునూ, అద్వితీయ మేధాశక్తి సంపన్నునూ అగు అక్బరెందుచేతనో తన అభ్యంతర మందిరమున కాలు గాలిన పిల్లివలె తిరుగుచుండెను. అతని కెదురుగా, హిందూ మహమ్మదీయ సర్దారులునూ, మేనమామ బైరాంఖానునూ కూర్చుండి యుండిరి. అందరి కన్నులునూ చక్రవర్తి పైననే ఉన్నవి. చక్రవర్తి ఎవరినేమని యాజ్ఞాపించునో యాజ్ఞాపించునోయని ఆతృతతో ఎదురు చూచుచుండిరి. అంతలో పిడుగువలె "ఒక అబల చక్రవర్తి నగు నన్నెదిరించి పలుకుట సహించలేను. నా సామ్రాజ్యమున విలీన మగుటకు నిరాకరించి, నన్నెదిరించుట కసిద్ధమయిన ఆ దుర్గావతిని బంధించి తెచ్చిన గాని నాకోపాగ్ని చల్లారదు" అని పలికి రాజామాన్సింగు యగు తన హిందూ సర్దారును చూచి మీరు తగు సైన్యముతో వెంటనే వెళ్ళి ఆమెను పట్టి బంధించి నా ఎదుట నిలుపవలెను. ఇపుడే బయలుదేరుడని అని ఆజ్ఞాపించగా మాన్సింగు వినయముగా, "ప్రభూ క్షమింపుడు. రాజపుత్రవంశమున జన్మించి సాటి రాజపుత్ర స్త్రీపై కత్తి నెత్తలేను. "అనగా అక్బరు కొద్ది సేపు యోచించి సరె మీరు కూర్చుండుడు అనగానే అసఫ్ఖానుడను మహమ్మదీయ సర్దారు లేచి చక్రవర్తికి సలాములు చేసి ప్రభూ అనుమతి నొసంగుడు నేను వెడలి ఆ గర్వపోతును బంధించి మీ ఎదుట పడవేయుదును అనగా అక్బరు మిక్కిలి సంతోషించి అసఫ్ఖానును మిక్కిలి గౌరవించి గొప్ప బహుమానములిచ్చి ఏబదివేల సైన్యముతో రాణి దుర్గావతిని జయించుటకు పంపెను.

మొగలాయీ సైన్యములకు సర్వసైన్యాధిపతియై అసఫ్ఖాను నడపించుచుండెను. ఆ సైన్యమున పదివేల గజబలమును పదునైదువేల అశ్వికబలమును ఇరువది వేల కాల్బలమునూ గలవు. అంతియే గాక ఫిరంగులు, తుపాకులవంటి మారణాయుధములు కూడా వారి వద్ద గలవు.

మొగలాయీ సైన్యము నర్మదానదికి దక్షిణమున విడిసి యున్నదని తెలిసికొని మహారాణి దుర్గావతి కూడా యుద్ధప్రయత్నములు విరివిగా గావించెను. అయిదువందల గజబలమును, అయిదు వేలు తురంగబలమును, పదివేల కాల్బలమునూ సమీకరించెను. అంతియేగాదు గోండు రాజ్యమందలి పౌరులందరునూ స్త్రీల, బాల, వృద్ధ, విచక్షతలేక యుద్ధ సన్నద్ధులైరి

ఇరుపక్షములవారునూ నర్మదానదికి సమీపమున యుద్ధమునకు తల పడిరి. అసఫ్ఖాను ఒక ఉపాయమును పన్నెను అతడు సైన్యమును నాలుగుభాగములు గావించెను. ఒక భాగమువారు రాణి సైన్యమును నర్మదా నది వద్ద ఎదిరించినట్లునూ, వేరొక భాగము కోట వెనుక భాగమును ముట్టడించునట్లునూ కాల్బలము ఫిరంగులతో కోట సింహద్వారమును బ్రద్దలు గావించునట్లునూ, నాల్గవభాగమును అవసరార్థము ప్రయోగించుటకు సిద్ధముగ నుంచెను. రాణి తన సైన్యముతో నర్మద నది వద్ద అసఫ్ఖానుతో పోరాడుచుండెను. మహేంద్రగోండుడు కోటలోని స్త్రీలసాయమున నూనె మరగకాచి కోట గోడలపైకెగ బ్రాకు విరోధి సైన్యములపై పోయుచుండెను. సర్వసైన్యాధిపతి రంజిత సేనుడు కోట వెనుక భాగమును రక్షించుచుండెను.

మహారాణితో స్వయముగా యుద్ధము చేయదలచి అసఫ్ఖాను తన గుఱ్ఱము నామె వద్దకు నడిపించెను. కానీ ఛండికవలె ప్రచండముగా కత్తిని త్రిప్పుచున్న ఆమెతో తల పడుటకు భయపడి దూరముగా నుండియే ఆమెపై అమ్ములు విడువసాగెను.

మహోద్రేకముగా యుద్ధము గావించుచున్న రాణి

వద్దకు ఒక భటుడు చేరి అమ్మా, కోట సింహ ద్వారమును రక్షించుచున్న యువరాజు ఫిరంగి దెబ్బ తగిలి వీరస్వర్గమలంకరించిరి అని మెల్లగా చెప్పగా ఆమె చలించక మంచిది అసఫ్‌ఖానుని చంపిన పిదప నేను చిరంజీవి నట కలుసుకొందును లేయని భటునకు సమాధానమిచ్చి రెట్టించిన క్రోధ తీవ్రతచే వైరి వీరుల శిరస్సులను తాటి పుచ్చెలవలె నరకసాగెను. కాని విధి విచిత్రమైనది. విరోధి ప్రయోగించిన భాణమొకటి ఆమె శిరస్సునందు నాటుకొనగా ఆ వీరవనిత ప్రాణములతో తాను శత్రువునకు పట్టుబడరాదని తలంచి తన చేతనున్న ఖడ్గముచే బలముగా గుండెలలో పొడుచుకొని ప్రాణములను విడచెను. ఆమె మృతదేహమును శత్రువులకు చిక్కనక నేర్పుగా తన అశ్వముపై కోట వద్దకు చేర్చి అచ్చట చితిని పేర్చి దహనము గావించి తాను కూడా ప్రాణత్యాగమును గావించెను. దేశభక్తుడగు రావత్ ముల్లుడు.

రాజ్యసంరక్షణార్థము, తుది రక్తపు బొట్టును కూడా అర్పించిన వీరనారీమణి దుర్గావతి ఎల్లభారతీయులకు చిరస్మరణీయురాలు.

♦♦♦

## వింతకాపురం

పద్మశ్రీ వారు నిర్మించనున్న 'వింత కాపురం' గత నెల 17న హైదరాబాద్ శ్రీసారథీ స్టూడియోస్‌లో ప్రారంభించాక రెండు పాటలపై చిత్రీకరణ, మరికొంత పని జరుపుకొంది. ఈ చిత్రంలో కృష్ణ, కాంచన, నాగభూషణం, పద్మనాభం, రావికొండలరావు, ప్రభాకరరెడ్డి, విజయలలిత, జయంతి, మొదలగువారు నటిస్తున్నారు. కథ, మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ. సంగీతం: మాస్టరు వేణు, కెమెరా, సెల్వరాజ్. కళ: కృష్ణారావు. సూరన్న. నృత్యాలు: తంగప్ప. స్క్రీన్ ప్లే: పి. పుల్లయ్య. బి.ఏ. దర్శకుడు: వి. వి. సుబ్బారావు. నిర్మాత: వి. వెంకటేశ్వర్లు. బి. ఎ. స్టూడియో సారథి శ్రీఫిలిమ్స్ విడుదల.

# జీవితపరిభ్రమణం

భూమి గుండ్రంగా ఉంది.

తనలో తాను తిరుగుచూ సూర్యుని చుట్టూ తిరుగుతోంది.

ఒక నిర్ణీత ప్రదేశంలో పయనమై భూమి చుట్టూ ప్రదక్షిణచేసి తిరిగి యథాతథికే చేరుకొంటున్నాడు నేటి మన ప్రయాణీకుడు.

ఇది భూమి గుండ్రంగా ఉన్నదనుటకో ప్రబల నిదర్శనం. అందరకూ తెలిసినదీ నగ్న సత్యం!

భూమిలా గుండ్రనైన వలయాకారం, ఈ జీవితం ఒక నిర్ణీత ప్రదేశంలో ఆదేశింపబడుతున్నాడు పరమాత్మచే ఈ జీవాత్మ; మట్టి మీద మనిషిగా జన్మించి జీవించమని.

మారు మూలలనుండి మర్మాలను తొలగించుకొని మానవునిగా మట్టిపై పడుతున్నాడు.

పుడమిపై పడడంతోనే పుణికి పుచ్చుకొంటున్నాడు తన మానవ నైజాన్ని.

ఆలస్యం చేయకుండా ఆరంభిస్తున్నాడు తన పయణాన్ని.

శైశవ, యౌవన, కౌమారాలనే లోలో పరిభ్రమణాలను పరిపూర్తి చేస్తున్నాడు వరుసగా, వివిధ మనో భూమికలను ధరించి.

ఈ లోలో భ్రమణులు పూర్తికాగానే అలసి సొలసి ఆగిపోతున్నాడు ఆఖరి ఘట్టంవద్ద.

అదే - వెంబడించిపోతున్న ఈ వలయాకారపు బాట చివర.

అదే...యాథా తథానికి...అనగా—

ఒక జీవిత భ్రమణాన్ని పరిపూర్తిచేసి పరమాత్మలో కలసిపోతున్నాడీ జీవాత్మ.

తిరిగి పునఃప్రారంభమవుతుంది ప్రయాణం.

—'కృష్ణశ్రీ'